



అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
సోమవారం 21 ఏప్రిల్ 2025

# సచివాలయాల్లో సీనియర్ సిటిజన్ కార్డు దరఖాస్తుకు ఆహ్వానం


- దేశవ్యాప్తంగా చెల్లుబాటు.
- పన్ను మినహాయింపు
- 25 శాతం బస్సుల్లో రాయితీ.
- 60 ఏళ్లు దాటితే రూ 3 లక్షలు, 80 ఏళ్లు దాటితే రూ లక్షలు పన్ను మినహాయింపు

ఉరవకొండ, ఏప్రిల్ 20 (అనంత ప్రభ )
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీనియర్ సిటిజన్లకు కార్డులు అందించే కార్యక్రమం చేపట్టింది. రాష్ట్రంలో 60 ఏళ్లు నిండిన వృద్ధులందరికీ డిజిటల్ కార్డులు అందించాలని నిర్ణయించింది.

ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో సీనియర్ సిటిజన్ కార్డు పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇప్పటికే సచివాలయాల్లో ఆప్షన్ ఓపెన్ అయ్యిందని సిబ్బంది తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, ఆర్టీసీ బస్సుల్లో టికెట్ల రాయితీ సహా ఇతర సదుపాయాలను ఈ కార్డు ద్వారా పొందవచ్చు. ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేకుండా సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు.

దేశవ్యాప్తంగా చెల్లుబాటు:

సీనియర్ సిటిజన్ కార్డుతో దేశవ్యాప్తంగా ఎక్కడైనా ప్రభుత్వ సేవలను సులభంగా, వేగంగా పొందవచ్చు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందేందుకు ఈ కార్డు ఉపయోగపడుతుంది. సీనియర్ సిటిజన్ కార్డు లేనివారు గ్రామ, వార్డు సచివాలయాలతో పాటు మీసేవ, ఇంటర్నెట్ కేంద్రాలలో ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ కార్డు ఉంటే ప్రభుత్వ గుర్తింపు పత్రాలు చూపాల్సిన అవసరం లేకుండానే ప్రయోజనాలను పొందవచ్చు. దేశవ్యాప్తంగా వివిధ రకాల సేవలు






పొందేందుకు వీలుగా 60 ఏళ్లు దాటిన వారికి సీనియర్ సిటిజన్ కార్డులను కేంద్ర, రాష్ట్రా ప్రభుత్వాలు అందిస్తున్నాయి. ఈ కార్డు ఉండే ప్రతిసారీ వయసు ధృవీకరణ పత్రాలు సమర్పించాల్సిన అవసరం ఉండదు. సీనియర్ సిటిజన్ కార్డు ద్వారా ఆ వ్యక్తి వయస్సు ఎంతో తెలుస్తోంది. ప్రతిసారీ ఆధార్ లేదా ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డులు రుజువుగా చూపించాల్సిన అవసరం లేకుండా ఈ కార్డు ఉపయోగపడుతుంది. ఈ కార్డు ద్వారా ఆర్టీసీ బస్సుల్లో 25 శాతం రాయితీ కల్పిస్తారు.

వృద్ధాప్యంలో కన్నబిడ్డల నిరాదరణకు గురైన వారికి, ఎవరూ లేని అనాథ వృద్ధులు ఆశ్రమాల్లో సేవలు పొందేందుకు సైతం సీనియర్ సిటిజన్ కార్డు ఉపయోగపడుతుంది.
60 ఏళ్లు దాటిన పురుషులు, 58 ఏళ్లు దాటిన మహిళలకు సీనియర్ సిటిజన్ కార్డును ప్రభుత్వం జారీ చేస్తుంది.

సీనియర్ సిటిజన్ కార్డుకు ఎలా దరఖాస్తు చేసుకోవాలి?

సీనియర్ సిటిజన్ కార్డు కోసం గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి. అలాగే జిల్లా దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ కార్యాలయంలో కూడా అప్లై చేసుకోవచ్చు. ఇక్కడ దరఖాస్తు చేసుకున్న రోజే కార్డును ఇస్తారు. సచివాలయాల్లో అప్లై చేసుకున్న వారికి వారంలో కార్డు అందుతుంది. డిజిటల్ కార్డు దరఖాస్తుకు పాస్‌పోర్టు సైజ్ ఫొటో, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ పాస్ బుక్, బ్లడ్ గ్రూప్, ఆధార్ కార్డు హిస్టరీ, ఇతర ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలి.

ప్రయోజనాలుజి

సీనియర్ సిటిజన్ కార్డుతో ఆర్టీసీ బస్సుల్లో టికెట్‌లో 25 శాతం రాయితీ కల్పిస్తారు. అలాగే దూర ప్రాంతాల బస్సులు మినహా ఇతర ఆర్టీసీ సర్వీసులన్నింటిలో వృద్ధులకు రెండు సీట్లు రిజర్వ్ చేస్తారు. రైల్వే స్టేషన్లలో వృద్ధులకు ప్రత్యేకంగా టికెట్ కౌంటర్లు ఉంటాయి. అవసరమైన వారికి వీల్‌ఛైర్ సదుపాయం కల్పిస్తారు. 60 ఏళ్లు దాటిన వృద్ధులు, 45 ఏళ్లు పైగా వయసుండి ఒంటరిగా ప్రయాణిస్తున్న మహిళలు, గర్భిణులకు లోయర్ బెర్తుల రిజర్వేషన్ కేటాయింపులో ప్రాధాన్యత కల్పిస్తారు. ఈ కార్డు కలిగి ఉంటే కోర్టుల్లో కేసుల విచారణలోనూ ప్రాధాన్యత లభిస్తుంది. పాస్‌పోర్ట్ సేవా ఫీజుల్లో 10 శాతం రాయితీ, ఫిక్స్ డిపాజిట్లపై 0.5 శాతం అదనపు వడ్డీ, 80 ఏళ్లు దాటితే 1 శాతం వడ్డీ అదనంగా లభిస్తుంది.

సీనియర్ సిటిజన్ కార్డులు ఉన్న వారి పన్ను మినహాయింపులు కూడా పొందవచ్చు. 60 ఏళ్లు పైబడితే 3 లక్షల వరకు 80 ఏళ్లు దాటితే 5 లక్షల వరకు పన్ను మినహాయింపు ఉంటుంది. హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం తీసుకుంటే సెక్షన్ 80సీ కింద పన్ను మినహాయింపు ఉంటుంది

## జిల్లా పార్టీ కార్యాలయంలో నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు

అనంతపురం, ఏప్రిల్ 20 (అనంత ప్రభ )
అనంతపురం పట్టణంలో జిల్లా పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా నిర్వహించారు.

ఎంపీ మాట్లాడుతూ 75 సంవత్సరాలు లో కూడా యువకుడిలా కష్టపడుతూ, ప్రతినిత్యం ఆంధ్రప్రదేశ్ లో నెంబర్ వన్ స్థానంలో ఉంచాలని, ఎంతో కృషి చేస్తున్నారని, పరిశ్రమలు మరియు వ్యవసాయము, విద్య, వైద్యము మరియు ఉద్యోగ కల్పన వంటి అనేక అంశాలను దేశంలో నెంబర్ వన్ స్థానంలో ఉంచడమే ప్రధాన ధ్యేయంగా మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు కృషి చేస్తున్నారు. వారి న్యాయకత్వంలో మన అనంతపురం జిల్లాను మరియు ఆంధ్రప్రదేశ్లో ముందు స్థానంలో ఉంచాలని తెలియజేశారు.





ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్పు శ్రీ కాల్వ శ్రీనివాస్ గారు,జిల్లా అధ్యక్షులు శ్రీ వెంకట శివుడు గారు మరియు ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీధర్ చౌదరి గారు, టౌన్ బ్యాంక్ చైర్మన్ మురళి గారు, సుధాకర్ నాయుడు గారు అనేకమంది స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున సీఎం గారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## ఆర్ డి టి సెట్ విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులు..

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 20 (అనంత ప్రభ )
పదవ తరగతి మంచి మార్కులు తో ఉత్తీర్ణులైన పేద విద్యార్థులకు ఆర్ డి టి సంస్థ వారు ప్రతి ఏటా నిర్వహించే ఆర్ డి టి సెట్ కు ఎంపిక అయ్యేవిధంగా కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని ఉపాధ్యాయ సంఘం ల సమన్వయ వేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని కరణం చిక్కప ఉన్నత పాఠశాలలో ఆర్డిటి సెట్ ఉచిత శిక్షణ కార్యక్రమం ఈనెల 25వ తేదీ నుండి ప్రారంభిస్తున్నట్లు శిక్షణ కార్యక్రమ సమన్వయకర్త జి అశోక్ కుమార్ ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు ఉన్నత విద్య నందించే లక్ష్యంతో ఆర్థికంగా వెనుకబాటు గల పేద విద్యార్థులకు కార్పొరేట్ కళాశాలలో ఉన్నత విద్య కోసం ఆర్డిటి వారు చేపట్టే సెట్ కు ఎంపిక అయ్యేవిధంగా ఆర్ డి టి సెట్ బోధన అనుభవజ్ఞులైన నిష్ణాతులైన ప్రభుత్వ ఉపాధ్యాయులచే ఈ ఉచిత శిక్షణ కార్యక్రమం తరగతులు నిర్వహిస్తున్నామని కావున పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల సెట్టూరు మండల విద్యాధికారి వి శ్రీధర్ కుందుర్పి మండల విద్యాధికారి హెచ్ ఎన్ తిప్పేస్వామి ఉపాధ్యాయులను అభినందించారు ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్



ఆర్ డి టి సెట్. ఉపాధ్యాయ బృందం

జిల్లా అధ్యక్షుడు రాయల్ వెంకటేష్ యు టి ఎఫ్ ఈశ్వరయ్య ఎస్ టి యు మల్లికార్జున గౌడ్ టి ఎన్ ఎస్ యు నరసింహులు వైయస్సార్ టి ఏ మోరేపల్లి నారాయణ ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు మాస్టర్ బద్దె నాయక్ ఉపాధ్యాయులు నరసింహారెడ్డి ఆది ఆంధ్ర తిప్పేస్వామి అబ్దుల్ వహాబ్ షాజహాన్ సతీష్ మురళి మల్లికార్జున చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

## వక్ఫ్ సవరణ బిల్లు కరపత్రాలు విడుదల

అనంతపురం, ఏప్రిల్ 20 (అనంత ప్రభ )
అనంతపురం నగరంలో బిజెపి జిల్లా కార్యాలయంలో మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఇలియాజ్ ఆధ్వర్యంలో వర్క్ బోర్డ్ 2025 సవరణ కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు సందడి శ్రీనివాస్ లు గారు ,జిల్లా అధ్యక్షులు రాజేష్ గారు చేతుల మీదుగా కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు ఇంట్లో ఉన్నటువంటి పేదవారి కోసం వర్క్ సవరణ 2025 బిట్టు తీసుకోవడం జరిగిందని కానీ కొద్ది మంది ముస్లింలు నటువంటి దళారులు ముస్లింలకు ఈ బిల్లు గురించి అసత్య ప్రచారాలు చేస్తూ తప్పు ద్రోవ పట్టిస్తున్నారు, ఇంత వరకు ఓవైసీ లాంటి దళారులు బాగుపడ్డారు తప్ప ఏదో ముస్లింస్ కు ఎటువంటి న్యాయం జరగలేదని ఇప్పుడు నరేంద్ర మోడీ గారు వచ్చాక పేదల




కోసం ఆలోచించి ఈ యొక్క బిల్లు సంబరం తీసుకొచ్చారు ఈ యొక్క విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని ఇంటింటికి వెళ్లి ముస్లిం సోదరులకు ఈ బిల్లు గురించి నిజాలు తెలియజేస్తామని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ లలిత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, విశ్వనాథ్, వసుంధర, దామోదర్, దినేష్, రవి కుమార్, చిరంజీవి, రాజేష్, దత్త, మారుతి, మరియు ముస్లిం సోదరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు


## ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

కూడేరు, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)
కూడేరు మండలం నందు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు పయ్యావుల శ్రీనివాసులు, ఆదేశాల మేరకు, కూడేరు మండల వ్యాప్తంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని తెదేపా నాయకులు జాతీయ రహదారి ప్రక్కన తెదేపా జెండా కట్ట వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని 20 కేజీల వారి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూడేరు పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు, కూడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ లలితమ్మ, మండల కన్వీనర్, చోళ సముద్రం మురళి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు, ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ
ప్రజల ఆశాజ్యోతి స్వర్ణాంధ్రప్రదేశ్ సృష్టికర్త తెదేపా జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయాలకు అభివృద్ధికి మార్గదర్శకంగా 47 సంవత్సరాలగా సుదీర్ఘ రాజకీయాలు చేస్తున్న ఒకే ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు జిందాబాద్, పయ్యావుల కేశవ్ న్యాయకత్వం వర్ధిల్లాలి అంటూ భారీగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకోవడం జరిగింది, ఈ



కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మీనుగ లలితమ్మ, మండల కన్వీనర్ మురళి, అరవకూరు మాజీ సర్పంచ్ మాజీ ప్రెసిడెంట్ సంఘ అధ్యక్షులు కురుగుంట ప్రసాద్, మాజీ ఎంపీటీసీ భాస్కర్ గౌడ్, మండల తెదేపా నాయకులు జయ ప్రకాష్ గౌడ్, వాల్మీకి సంఘం అధ్యక్షులు బాటా వెంకటేశులు, సింగల్ విండో మాజీ వైస్ చైర్మన్ బొమ్మయ్య,గొల్ల వెంకటేష్ యాదవ్, శ్రీధర్ నాయుడు, సన్నీరప్ప గారి నారాయణస్వామి, ఎద్దుల సుధాకర్, బోయ అక్కులప్ప, రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు చింతల నాయుడు, కరుట్లపల్లి ఎస్పీ వెంకటప్ప, మండల తెదేపా యూత్ అంకే ఎర్రి స్వామి, ధను, అంకే బీమా , కడదరకుంట మంగళ రామాంజనేయులు, జి.రమేష్ , చిన్న ఈశ్వరయ్య, చోళసముద్రం వన్నూరప్ప, జయపురం సంగప్ప ,తెదేపా అభిమానులు,పార్టీ శ్రేణులు కూడేరు మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## వివాహానికి హాజరైన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి




యాడికి, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని చిన్నవేపమాను వీధికి చెందిన షేక్ రహంతుల్లా కుమార్తె వివాహానికి తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం బహుమతిని అందజేసి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, నరసింహ చౌదరి, కోడూరు నీలకంఠ రెడ్డి, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు

## విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు



యాడికి, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను యాడికి మండల కేంద్రంలోని చౌడేశ్వరి కాలనీలో టిడిపి నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కేక్ కట్ చేసి విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగువారి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మహనీయుడు నందమూరి తారక రామారావు అయితే ఆయన ఆశయాలను రాజకీయ పార్టీని పాలనను భావితరాలకు అందజేస్తున్న నాయకుడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, చంద్రబాబు గారు ఆయన జీవితంలో ఎన్నో సంక్షోభాలను చాలా ధైర్యంగా ఎదుర్కొని పార్టీ నాయకులకు కార్యకర్తలకు నేనున్నాను అనే భరోసా ఇస్తూ, మన వెన్నంటే ఉండి నడిపించిన నాయకుడు చంద్రబాబు అని క్రమశిక్షణ, అంకితభావం, ముందుచూపు ఉన్న మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, బీసీ సెల్ కన్వీనర్ తిరంపురం నీలకంఠ, గుండా నారాయణస్వామి, కోడూరు నీలకంఠారెడ్డి, కూనా వెంకటస్వామి, వంకం నాగమయ్య, దాసరి నరసింహులు, రహంతుల్లా, పామిశెట్టి గోపి, దాసరి చంద్ర, వంకము నాగరాజు, దాసరి తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు

## యాడికిలో ఎస్సీ ఉపవర్గీకరణ అమలు సంబరాలు



యాడికి, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం దగ్గర ఆదివారం మందకృష్ణ మాదిగ తాడిపత్రి వారియర్స్ టీం తాడిపత్రి నియోజకవర్గ కో ఇన్చార్జ్ ఎం.పీ పుల్లయ్య మాదిగ, యాడికి మండలం అధ్యక్షులు జి. నరసింహులు మాదిగ, యాడికి మండలం ఉపాధ్యక్షులు సూర్యుడు మాదిగ, ఆధ్వర్యంలో ఎస్సీ ఉపవర్గీకరణ అమలు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహాజన సోషలిస్ట్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వై.కే విశ్వనాథ్ మాదిగ,విశిష్ట అతిథి మొదటి తరం ఉద్యమనాయకుడు పీ.కే గంగరాజు మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ కూటమి ఉపవర్గీకరణ అమలుపరుస్తూ జీవో జారీ చేసిందంటే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఎస్సీ ఉపవర్గీకరణ అమలు కోసం 30 సంవత్సరాల నిరంతరం అలుపెరుగని పోరాటంలో తెల్లబల్ల రవి మాదిగ, మిగతా మాదిగ అమరవీరులు ప్రాణ త్యాగాలను ఉద్యమానికి గట్టి పునాదులుగా ఏర్పరచుకొని నిరంతర పోరాట ఉద్యమం నడపడంతోనే ఉప వర్గీకరణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు అయిందని తెలిపారు. అనంతరం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కటౌట్ కు పాలాభిషేకం చేసి కేకు కట్ చేసి బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి నియో జకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ టి.శివుడు, పండు శ్రీరాములు, బద్రి టైలర్, రామాంజినేయులు, కుల్లాయప్ప, ఆదినారాయణ, కంబగిరిస్వామి,చినరాముడు, తిరుపతి వెంకటరాముడు, వెంకటరాముడు, టైలర్ పుల్లయ్య, శంకర్ రంగడు, రామకృష్ణ, చిన్న పుల్లప్ప తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయలచెరువులో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు




యాడికి, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)
యాడికి మండలం రాయలచెరువు గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి 75 వ జన్మదిన వేడుకలను మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టిడిపి నాయకులు కార్యకర్తలు చంద్రబాబు నాయుడు గారికి వజ్రోత్సవ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో కొనసాగుతూ చంద్రబాబు నాయుడు గారు ఎన్నో విజయాలను సాధించారని, ఆయన పరిపాలన విధానాలు సంస్కరణలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని, అలుపెరగని పోరాటంతో నిత్యం జనం కోసం రేపటి భవిత కోసం పరితపించే నాయకుడు మన చంద్రబాబు గారని, ఆయన పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాదాల అనిల్, పరిమి చరణ్, చందన హరినాథ్ రెడ్డి, పరిమి శ్రీహరి, నెట్టికంఠయ్య, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన యువ నేత ప్రణయ్ రెడ్డి



కూడేరు, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)
కూడేరు మండలం ఎం ఎం హల్లి గ్రామానికి చెందిన బుదిగుమ్మయ్య కుమారుడైన చెన్నకేశవ వెడ్స్ రాజేశ్వరి ల వివాహము ఆత్మకూరు లో ఘనంగా వివాహం జరిగింది. ఈ శుభాకార్యానికి వైయస్సార్సీపీ యువనేత ప్రణయ్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వైస్ ఎంపీపీ దేవ,కె.ఎర్రిస్వామి,ఆదినారాయణ, కుళ్ళయిస్వామి,సి.ఎర్రిస్వామి,జి.శేఖర్,జయపురం సంజీవరాయుడు,విష్ణు,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో వైసీపీనివీడి టిడిపిలో చేరిన 25 కుటుంబాలు..



కళ్యాణదుర్గం, ఏప్రిల్ 20 (అనంత ప్రభ )
కళ్యాణదుర్గం మండల పరదిలోని గోల్ల గ్రామపంచాయతీ నుంచి వైయస్సార్ పార్టీ నుంచి 25 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరి ఎమ్మెల్యే అమలినేని సురేంద్రబాబు సమక్షంలో టిడిపి కండువా వేసుకొని పార్టీలో చేరారు ఎమ్మెల్యే సురేంద్రబాబు మండల కన్వీనర్ గోల్ల వెంకటేశులు మార్కెట్ యార్డ్ చైర్మన్ గోల్ల లక్ష్మీదేవి రమేష్ మాజీ సర్పంచ్ రామ్మోహన్ యాదవ్ సీనియర్ నాయకులు మల్లికార్జున సమక్షంలో వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీ కండువా వేసుకుని పార్టీలోకి చేరారు వారిని సాదరంగా ఆహ్వానించి పార్టీలోకి చేర్చుకున్నారు వైసిపి పార్టీని వీడిన వారిలో సిబాయి గ్రామానికి చెందిన చాకలి నారాయణస్వామి చాకలి రమేష్ కురుబ శ్రీరాములు జరుట్ల రమేష్ మారెప్ప సలాం ఖాన్ శ్రీరాములు మారెప్ప నారాయణస్వామి గోల్ల గ్రామానికి చెందిన వైసిపి నాయకులు తిమ్మారెడ్డి మల్లికార్జున గోవిందరాజులు పాత చెరువుకు చెందిన దురుగన్న మధు కురుబ సోమశేఖర్ కుళా ఎప్ప రామంజి మహేష్ వరలక్ష్మి నిర్మల వన్నూరప్ప చార్మి బోయ రామన్న విరుపాక్షి మహేష్ తదితర కుటుంబాలకు చెందినవారు టిడిపి కండువా కప్పుకున్నారు వారిని ఎమ్మెల్యే సురేంద్రబాబు సాధారంగా ఆహ్వానించి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఎలాంటి మనస్పర్ధలు లేకుండా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ ప్రతిష్టతకుప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## యాడికిలో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



యాడికి, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి 75 వ జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు సీఎం చంద్రబాబు నాయుడు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రుద్రమ నాయుడు మాట్లాడుతూ అనితర సాధ్యుడు సీఎం చంద్రబాబు నాయుడు గారికి వజ్రోత్సవ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, రాష్ట్ర ప్రగతిని పునరుజ్జింపచేయడం ఆయన వంటి దార్శనికుడికే సాధ్యమని, చంద్రబాబు విజన్, నిరంతరం పనిలో చూపే ఉత్సాహం అద్భుతమని, భవిష్యత్తు అంచనా వేసి వ్యవస్థలను నడిపించే విధానం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని దేవుని ప్రార్థిస్తున్నానని తెలిపారు. అనంతరం మాజీ ఎంపీపీ వేలూరి రంగయ్య మాట్లాడుతూ దూరదృష్టి గల నాయకత్వంలో ఆయన రాష్ట్ర ప్రజలకు మార్గదర్శకంగా నిలిచారన్నారు. అభివృద్ధి ప్రదాతగా ఏపీని అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్నారని తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విజన్ హై స్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్, తిరంపురం నీలకంఠ, చందన హరినాథ్ రెడ్డి, రూపునేని రాజశేఖర్, పచ్చా నారాయణ స్వామి, నరసింహచౌదరి, కోడూరు నీలకంఠారెడ్డి, తాంద్ర విక్రమ్, రహంతుల్లా చిట్టెం చంద్రశేఖర్ రెడ్డి, సెల్ పాయింట్ చాంద్ బాషా, ఫైబర్ చందు, ఫిరోజ్ బాషా, మహమ్మద్ రఫీ, హాజీ పిరా, తెల్లాకుల వెంకటేష్, పిన్నేపల్లి రుద్ర, తదితర తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ లనుమూడవ తరగతి, సహాయకులను, నాల్గవ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.



ఉరవకొండ, ఏప్రిల్ 20 (అనంత ప్రభ )
అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులను శాశ్వత ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏపీ ఎస్టి గిరిజన మోర్చా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కేశవ్ నాయక్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి డిమాండ్ చేశారు.ప్రభుత్వ సర్వీసులో కి తీసుకొని రెగ్యులేషన్ చేసి వారి భవిష్యత్తుకు ఒక విధానం రూపొందించాలన్నారు రాష్ట్రాలలో గానూ, దేశం వ్యాప్తంగా లక్షలాది కార్యకర్తలకు, సహాయకులకు మందికి ప్రయోజనం చేకూరుస్తుందని, ఆశాభావాన్ని కేశవ నాయక్ వ్యక్తం చేశారు.

ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు గర్భవతులకు పాలిచ్చే తల్లుల కోసం ఐసీడీసీ కింద అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేశారు, రోజుకు ఆరు గంటలు పైబడి పని చేస్తూ వీరికి పని ఒత్తిడి నిర్వహణలో చాలా ఇబ్బందులు పడుతుంటారు, పది సంవత్సరాల పైబడి పనిచేస్తున్నప్పటికీ తక్కువ జీతం తీసుకుంటూన్నారు అయినా వారి అంగన్వాడి కేంద్రాలు వద్ద సూపర్వైజర్లు, ఏ సి డిపిఓ , అంగన్వాడి కార్యకర్తలకు అంగన్వాడి సహాయకులకుఉద్దేశంగా తనిఖీ చేసి వారిని వ్యక్తిగతంగా టార్గెట్ పెడుతూ ఇబ్బందులు పాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

విధి నిర్వహణలో ఎన్నో వత్తుళ్లకు గురై ఎలాంటి అవకతవకలు లేకుండా విడుదల నిర్వర్తిస్తున్నారని సమాన పనికి సమాన ఇవ్వటం లేదని కేశవ నాయక్ ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అంగన్వాడీ కార్యకర్తలను మూడవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా, అలాగే సహాయకులను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించి వారి సర్వీసును క్రమబద్ధీకరించాలని ఏపీ గిరిజన మోర్చా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేశవ నాయక్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తెచ్చారు. అంగన్వాడీలను మూడు నాలుగవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేంతవరకు తాను విశ్రమించేది లేదని మూడ్ కేశవ నాయక్ అన్నారు.

## అగాపే మందిరంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు



యాడికి, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని అగాపే ప్రార్థన మందిరంలో అగాపే మందిర ఫౌండర్ బత్తుల ప్రసాద్ ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బత్తుల ప్రసాద్ మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రభువుల వారు మృత్యుంజయుడై లేవడం, యేసుక్రీస్తు ప్రభువుల వారు శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ప్రపంచ మానవాళి నిమిత్తమై, పాప విమోచన కలిగించడం కోసం, తన్నుతాను ప్రజలందరి కోసం తగ్గించుకొని, ఆ సిలువలో మరణించి తిరిగి ఆదివారం తెల్లవారుజామున మరణాన్ని గెలిచి మృత్యుంజయుడై లేచిన మహావీరుడని, ఆ మహోన్నతుడు లేచిన పునరుత్థాన దినాన్ని ఈస్టర్ పండుగగా క్రైస్తవులందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో ఆయనను ఆరాధిస్తారని, ఆయనలోని ప్రేమ గుణం, దయాగుణం, కనికరం, జాలి అనే గుణాలు మానవునికి పంచి శాంతి మూర్తిగా త్యాగమూర్తిగా , తనని తాను నిరూపించుకున్నాడని, అంతటి ప్రేమ మూర్తిని ఆరాధించడం ధన్యతగా భావిస్తారు. ఇంతటి మహోన్నతుడు భూమ్మీదకి వచ్చి మానవులందరికీ కోసం ప్రాణం పెట్టడం మనందరి అదృష్టమే అని ప్రభువైన ఏసుక్రీస్తును కొనియాడారు

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎండోమెంట్ ఈవో



ఆత్మకూరు, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల పరిధిలోని పంపనూరు గ్రామంలో వెలసినటువంటి ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ కార్య నిర్వాహణాధికారి బి. బాబు ఆదివారం రోజున విశేష పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సంధర్భంగా స్వామి వారికి పాలాభిషేకం, పంచామృత అభిషేకం , అలంకరణ,ఆకుపూజ ,అర్చన మహానైవేద్యం , మంగళ హారతి, పల్లకి సేవ మరియు కుజదోష కాలసర్పదోష సర్పదోష నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హెూమము"అభిషేకం, హెూమాలు నిర్వహించడమైనది. ఈ విశేష పూజా కార్యక్రమాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పల్లకి సేవలో భక్తుల కు ప్రత్యేకంగా దర్శనమివ్వగా ఆలయ ప్రాంగణముగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర నామస్మరణతో మార్మోగింది. స్వామి సన్నిధిలో భక్తిశ్రద్ధల నడుమ పల్లకి సేవలో స్వామివారిని కనులు విందుగా వీక్షించి తరించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ పూజ కార్యక్రమాల యందు ఆలయ అర్చకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈనెల 22,23,24 నరాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆర్ సి పి ఐ బైక్ ర్యాలీ



ఉరవకొండ, ఏప్రిల్ 20 (అనంత ప్రభ )
ఈనెల 22 23 24 వ తేదీన ఆర్ సి పి ఐ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆర్ సి పి ఐ శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి డాక్టర్ నాగన్న బైక్ ర్యాలీని ప్రారంభించారు. రాష్ట్ర మహాసభలను కదిరి పట్టణంలోని ప్రజలు కార్మికులు కర్షకులు ఉద్యోగస్తులు మేధావులు విద్యార్థులు యువజనలు అందరు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి పి ఐ, కదిరి డివిజన్ కార్యదర్శి గుజ్జల శేఖర్ ఆర్ సి పి ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కుంట్ల పల్లి సుగుణమ్మ పి ఎస్ ఎఫ్ ఐ సత్యసాయి జిల్లా కార్యదర్శిఅరుణ్ కుమార్ సత్య సాయి జిల్లా అధ్యక్షులు రాజేష్

## పార్టీ బలోపేతానికి కృషి చేయండి — అనంత వెంకటరామిరెడ్డి




అనంతపురం, ఏప్రిల్ 20 (అనంత ప్రభ )
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి గా నియమితులైన కిరణ్ కుమార్ కు వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. ఆదివారం పెద్ద ఎత్తున యువకులతో వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైయస్సార్ సీపీ కార్యకర్తల పై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని, కూటమి నేతలు సాగిస్తున్న అరాచక పాలనను గురించి ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తుంపు తప్పకుండా ఉంటుందన్నారు.

## మాజీ ఎంపీ సైపుల్లాను పరామర్శించిన అనంత వెంకటరామిరెడ్డి



అనంతపురం, ఏప్రిల్ 20 (అనంత ప్రభ )
మాజీ రాజ్యసభ సభ్యులు కేఎం సైఫుల్లాను వైఎస్ఆర్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పరామర్శించారు. సైఫుల్లా కుమారుడు కేఎం జక్కీవుల్లా గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలియడంతో సైఫుల్లా ఇంటికి వెళ్లిన అనంత.. ఆయన్ను ఓదార్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా అనంతపురం నగరంలో జక్కీవుల్లా చేపట్టిన సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. ఓ మంచి వ్యక్తిని కోల్పోయామని ఆవేదన చెందారు. పేదలకు సాయం అందించే విషయంలో జక్కీవుల్లా ముందుండేవారని తెలిపారు. కేఎం సైఫుల్లా కుమారుడు రహంతుల్లా చిన్న వయసులోనే మృతి చెందారని, ఇప్పుడు మరో కుమారుడు జక్కీవుల్లా దూరం కావడం బాధాకరమన్నారు. మనోధైర్యం కోల్పోవద్దని సైఫుల్లాకు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు.

## ఆత్మకూరు లో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



ఆత్మకూరు, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను మండల పార్టీ కన్వీనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో తెదేపా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరు సంతోషంగా కేకును కట్ చేసి స్వీట్లను మంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు , మాజీ పార్టీ కన్వీనర్లు హనుమప్ప చౌదరి, పలమాసి సూరి, రాష్ట్ర తెలుగు యూత్ ప్రధాన కార్యదర్శి గడిపూటి నారాయణస్వామి, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి,వాల్మీకి సాధికార కమిటీ గుజ్జుల ఓబులపతి, నాయి బ్రాహ్మణ ఆనంద్, పెద్ద లక్ష్మమ్మ , వడ్డే సరళ, ఎస్సీ మల్లన్న, రామదాసు అక్కులన్న , ఉమాపతి, కొండారెడ్డి, సందీప్ చౌదరి, వెంకటేష్ నాయక్, ఓబులేషు, ఓబులపతి, సత్యనారాయణ కొమ్మాలపాటి భాను, ముట్టాల మురళీ, పెద్ద ఎత్తున తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

AP 4PG 21 04 2025 MONDAY qxp_Layout 1 21-04-2025 05:58 AM Page 3



## ఆత్మకూరులో రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



కూడేరు, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక మండల కేంద్రంలోని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా ఆత్మకూరు సర్కిల్లో భారీ కేకులు కట్ చేసి మరియు స్వీట్లను పంచి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు భానుకోట శ్రీనివాసులు, భానుకోట పోతన్న, వెంకటనారాయణ , రాష్ట్ర నాయి బ్రాహ్మణ కమిటీ సాధికార సభ్యులు మంగళ ఆనంద్, పెద్ద లక్ష్మీదేవి,హనుమంత రాయుడు,చికెన్ వల్లి ,జగదీష్, సూర్యనారాయణ ,మరియు తెలుగుదేశం కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుమ్మేపల్లిలో నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు
## నిర్వహించిన అనంతపురం టిడిపి అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి

శింగనమల, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)

సింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు సింగనమల గౌరవ శాసనసభ్యురాలు బండారు శ్రావణ్ శ్రీ ఆదేశ–ానుసారం అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి సర్పంచ్ దేగల లలితమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధుల కృష్ణమూర్తి మాట్లాడుతూ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేసి, తెలుగు రాష్ట్రాలు సస్యశ్యామలం కావడానికి కృషి చేసిన అపర భగీరథుడు నారా చంద్రబాబు జన్మదినం జనం జరిపే పర్వదినం సందర్భంగా కార్యకర్తలు, నాయకులు కేక్ కట్ చేసి అధినేతకు శుభాకాంక్షలు తెలిపి అలుపెరుగని పోరాటంతో నిత్యం జనం కోసం, రేపటి భవిత కోసం పరితపించే నాయకుడు చంద్రబాబు. రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న, నాయకుడు చంద్రబాబు ఆయన పాలనతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అన్నారు ఈ



కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కురువ ఓబుళపతి ఆదిరెడ్డి లక్ష్మయ్య శివయ్య నరసింహుడు ఓబులేసు మల్లికార్జున ప్రసాదు తాండ వెంకటప్ప వడ్డే రామాంజనే–యులు వడ్డే నల్లప్ప సురేష్ బెస్త రంగనాయకులు బాలబ్రహ్మాచారి బెస్త రామచంద్ర బెస్త ఓబులపతి బెస్త అంకన్న జనార్ధన్ దేగల రమేష్ మంగళ లక్ష్మీ నాథ్ బెస్త రంగనాయకులు దేగల కిరణ్ వడ్డే నల్లప్ప పెద్ద ఓబులేసు గండే వెంకటేష్ ఓబయ్య గోవర్ధన్ రెడ్డి బాలిరెడ్డి చాకలి బాలన్న పూలకుంట ప్రకాష్ సురేంద్ర కురువ నల్లప్ప బోయ నాగేంద్ర

## ఘనంగా.... పెరవలిలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



శింగనమల, ఏప్రిల్ 20 (అనంత ప్రభ)

సీఎం నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు పెరవలి గ్రామంలో నిర్వహించారు... ఆదివారం సాయంత్రం పెరవలి గ్రామంలో టిడిపి సీనియర్ నాయకుడు గోరంట్ల మారుతి నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు పెద్ద టిడిపి కార్యకర్తలు, మహిళలుఎత్తున జన్మదిన వేడుకలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారుతి నాయుడు మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడు రాష్ట్ర భవిష్యత్ కి తీర్చిదిద్దడానికి %ఎ%ముందున్నాడని... రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మరల చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు.... ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు కొండయ్య, పుచ్చకాయల జయప్ప, కోకూరి వెంకటేష్, పుచ్చకాయల వెంకటయ్య, చిన్న లింగమయ్య.సురేష్, సర్పంచ్ రాజు, ,కాటమయ్య, జయప్రద







## తలకాయ కూర వండడం రావడం లేదా? ఇలా అయితే సింపుల్



**తలకాయ కూర మటన్ విభాగం కిందకే వస్తుంది. మేక, గొర్రెల తలలతోనే ఈ కూరను వండుతారు. అందుకే మటన్ తినడం వల్ల కలిగే లాభాలన్నీ ఈ కూర తిడనం వల్ల కలుగుతాయి. మటన్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి మహిళలు అధికంగా తింటే మంచిది. వీరికి రక్తహీనత సమస్య అధికంగా ఉంటుంది. ఈ మటన్లో బి విటమిన్లు అధికంగా లభిస్తాయి.గర్భిణులు మటన్ తినడం వల్ల పుట్టబోయే బిడ్డకు చాలా లాభాలు కలుగుతాయి. మటన్లో ఉండే పొటాషియం రక్తపోటు, గుండెజబ్బులు, కిడ్నీ సంబంధ వ్యాధులు రాకుండా కాపాడతాయి. ఇందులో ఉండే కాల్షియం దంతాలు, ఎముకల గట్టిదనానికి సహకరిస్తాయి. తలకాయ కూర సులువుగా ఎలా వండాలో చూడండి.**

**%కావాల్సిన పదార్థాలు**

**తలకాయ మాంసం - అరకిలో**
**ఉల్లిపాయ - ఒకటి**
**అల్లం వెల్లుల్లి పేస్టు - రెండు స్పూన్లు**
**కారం - ఒక స్పూను**
**పసుపు - ఒక స్పూను**
**గరం మసాలా - ఒక స్పూను**
**కొత్తమీరు తరుగు - నాలుగు స్పూనులు**
**ధనియాల పొడి - ఒక స్పూను**
**ఉప్పు - రుచికి సరిపడా**
**కొబ్బరి తురుము - ఒక స్పూను**
**మిరియాల పొడి - అరస్పూను**
**(కొబ్బరి తురుము మీకు నచ్చితే వేసుకోవచ్చు. వేయకపోయినా రుచి బాగానే ఉంటుంది)**

**తయారీలో ఇలా**

**1. తలకాయ కూరను బాగా కడిగి పెట్టుకోవాలి.**
**2. ఉల్లిపాయలు నిలువుగా సన్నగా తురమాలి. స్టవ్ పై కుక్కర్ పెట్టి అందులో నూనె వేయాలి.**
**3. నూనె వేడెక్కాక ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి.**
**4. అల్లం వెల్లుల్లి పేస్టు కూడా వేయించాలి. పసుపు, కారం కూడా కలపాలి.**
**5. అందులో తలకాయ కూర వేసి మూత పెట్టి రెండు విజిల్స్ వచ్చేదాకా ఉడికించాలి.**
**6. స్టవ్ మీద మరో కళాయి పెట్టి కుక్కర్లోని కూరను ఇందులోకి మార్చాలి.**
**7. ఉప్పు కూడా వేసి కాసేపు ఉడికించాలి.**
**8. ముక్క 90 శాతం ఉడికిపోయాక మిరియాల పొడి, ధనియాల పొడి, గరం మసాలా, కొబ్బరి తురుము వేసి ఉడికించాలి. అప్పటికే కూర బాగా ఉడికి మంచి వాసన వస్తుంది.**
**9. స్టవ్ కట్టేశాక పైన కొత్తిమీర చల్లి సర్వ్ చేయాలి. నాన్ వెజ్ ప్రియులెందరికీ తలకాయ కూరంటే ప్రాణం. ప్రత్యేకంగా వండుకుని తింటారు. ఇలా వండుకుని తింటే చాలా టేస్టీగా ఉంటుంది.**

## బేకింగ్ సోడాతో ఇలా చేస్తే ఫర్నీచర్‌పై మరకలు పోతాయి

ప్రతి ఇంట్లోనూ ఫర్నీచర్ ఉంటాయి. సోఫా, మ్యాట్రెసెస్, చైర్స్ ఇలా చాలా రకాలు ఉంటాయి. వీటిని క్లీన్ చేసేందుకు చాలా టిప్స్ పాటించాలి. దీని వల్ల సోఫాలు చక్కగా క్లీన్ అవుతాయి. మరి అలా ఎఫెక్టివ్‌గా ఎలా దులపాలో ఇప్పుడు చూద్దాం.


ముందుగా మ్యాట్రెసెస్, సోఫా ఇంట్లోని సోఫాని ముందుగా దుమ్ముపోయేలా పొడి గుడ్డతో దులపండి. ఇంట్లో వాక్యూమ్ క్లీనర్ ఉంటే దానిని కూడా వాడొచ్చు.

దుమ్ము దులిపేటప్పుడు కేవలం ఫర్నీచర్ ముందుగానే కాకుండా, మూలలు, వెనకాల మొత్తంగా పూర్తిగా దులపండి.కొన్నింటికి పాకెట్స్ ఉంటాయి. వాటిని కూడా చక్కగా క్లీన్ చేయండి.

ఇప్పుడు గోరువెచ్చని నీటిలో కొద్దిగా వెనిగర్ వేసి అందులో క్లాత్‌ని ముంచి దానిని స్క్వీజ్ చేసి చక్కగా ఫర్నీచర్‌ని క్లీన్ చేయండి. దీని వల్ల ఫర్నీచర్ చక్కగా క్లీన్ అవుతాయి.

ఇత్తడి వస్తువులు కూడా..

ఇంట్లో ఇత్తడి వస్తువులు కూడా ఉంటాయి. ఇవి కూడా త్వరగా మసకబారిపోతాయి. వీటిని కూడా చక్కగా క్లీన్ చేసుకోవచ్చు. ఇందుకోసం అరకప్పు డిష్ వాష్, ఓ టీస్పూన్ ఉప్పు, కొద్దిగా పిండిని కలిపి వీటిపై చల్లి తెలిగ్గా క్లీన్ చేయొచ్చు. దీంతో వస్తువులు చక్కగా తెల్లగా మెరుస్తాయి.



ఉడ్ ఫర్నీచర్..

ఇక ఉడ్ ఫర్నీచర్‌ని తుడిచేందుకు పొడి వస్త్రాన్ని వాడండి. వీటిని మరింతగా మెరిసేలా చేయాలంటే వ్యాక్స్, పాలిష్ కూడా చేయొచ్చు.

వీటిమూలల్లో కర్పూరం, నాప్తలీన్ బాల్స్ వేయడం వల్ల అవి తేమని గ్రహించి పురుగు పట్టకుండా చూ–స్తాయి. కాబట్టి, రెగ్యులర్‌గా వీటిని చక్కగా ఇలా క్లీన్ చేసుకోవచ్చు.

అదే విధంగా, దుమ్ముని క్లీన్ చేయాలంటే డిష్ వాష్ తీసుకుని నీటిలో కలిపి అందులో సాఫ్ట్ క్లాత్‌ని ముంచి బయటికి తీసి పిండి తడి గుడ్డతో ఫర్నీచర్‌ని రుద్దాలి.

తర్వాత పొడిగుడ్డతో తుడిచి వీటిని చక్కగా తుడవండి.

ఇలా క్లీన్ అయిన ఫర్నీచర్‌ని పూర్తిగా ఆరబెట్టండి.

పాతపాలిష్‌ని తొలగించడం..

కొన్ని వస్తువులు పాత పాలిష్‌తో చూడ్డానికి అంత బాగుండవు. వీటిని క్లీన్ చేయాలంటే.. ముందుగా కొద్దిగా టీ బ్యాగ్స్ తీసుకుని వేడినీటిలో వేసి డికాషన్ చేయాలి. ఇది గోరువెచ్చగా అయ్యే వరకూ ఉంచి గుడ్డపై దీనిని పోస్తూ కొద్దికొద్దిగా తుడవాలి. టీ నుంచి వచ్చే టానిక్ యాసిడ్ వుడ్‌ని క్లీన్ చేస్తుంది.

మరకలు దూరమవ్వాలంటే..

## పైనాపిల్ హల్వా, ఇలా చిటికెలో చేసేయచ్చు



పైనాపిల్ పేస్ట్రీలు, కేకులు అంటే ఎంతో మందికి ఇష్టం. వాటి ఫ్లేవర్ మనసును లాగేస్తుంది. ఇంట్లోనే చాలా తక్కువ సమయంలో సులువుగా పైనాపిల్ హల్వాను చేసుకోవడం ఇక్కడ చెప్పాం. ఇది రుచితో పాటూ ఎంతో ఆరోగ్యాన్ని అందిస్తుంది. పిల్లలకు చాలా నచ్చేలా ఉంటుంది దీని టేస్ట్. ఎలా చేయాలో చదవండి మరి.

కావాల్సిన పదార్థాలు

పైనాపిల్ ముక్కలు - రెండు కప్పులు
పంచదార - **200** గ్రాములు
కోవా - అర కప్పు
నెయ్యి - రెండు స్పూనులు
యాలకుల పొడి - ఒక టీస్పూను
జీడిపప్పులు - నాలుగు
కిస్‌మిస్‌లు - ఎనిమిది

తయారీ ఇలా

1. పైనాపిల్ పండ్లను చిన్న ముక్కలుగా కోసుకోవాలి.
2. ముక్కలు పొడిపొడిగా ఉండేలా చూసుకోవాలి. నీళ్లు ఉండకూడదు.
3. స్టవ్ పై కళాయి పెల్లి నెయ్యి వేయాలి. అందులో పైనాపిల్ ముక్కలను వేసి వేయించాలి.
4. ముక్కలు కాస్త వేగి మెత్తగా అవుతాయి. ఆ సమయంలో పంచదార, కోవా ముద్ద కూడా వేసి బాగా కలపాలి.
5. యాలకుల పొడి, జీడిపప్పులు తురుములు కూడా వేసి బాగా కలపాలి.
6. అంతా దగ్గరగా ముద్దలా అయ్యేదాకా కలియబెట్టాలి. స్టవ్ చిన్న మంట మీద ఉ ఒడేలా చూసుకోవాలి. లేకుంటే మాడిపోయే ప్రమాదం ఉంది. చివరగా కిస్‌మిస్‌లు చల్లి స్టవ్ కట్టేయాలి. అంతే టేస్టీ పైనాపిల్ హల్వా రెడీ అయినట్టే. మీరు వండుతున్నప్పుడే మంచి సువాసన వస్తుంది హల్వా.
7. ఒక ప్లేటులో పైనాపిల్ హల్వాను వేసి ముక్కలుగా కోసుకోవాలి.

తింటే ఎన్ని ప్రయోజనాలో...

పైనాపిల్ పండు కొయ్యడం కష్టమని చాలా మంది కొనడానికే ఇష్టపడరు. కానీ దాని వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఈ పండు ఒక్కసారి మూడు ముక్కల దాకా తినగలరు. ఆ తరువాత కొంచెం నాలుక పూసినట్టు అవుతుంది. అదే ఇలా హల్వా చేసుకుంటే ఎంతైనా తినేయగలరు. ఈ పండులో 85 శాతం నీరే. చక్కెర 13 శాతమే ఉంటుంది. వీటిలో %ూ, దీ, జ% విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. దీని తినడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు కూడా కరుగుతాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పండుకు కాస్త తేనె రాసుకుని తింటే శక్తి పెరుగుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి అనాస చాలా మేలు చేస్తుంది. ఈ పండు రసం గొంతు నొప్పిని తగ్గిస్తుంది. దీనిలో ఉండే పోషకాలు చర్మాన్ని మెరిపిస్తాయి. కంటి చూపును మెరుగుపరచడంలో కూడా ఇవి ముందుంటాయి.

AP 4PG 21 04 2025 MONDAY qxp_Layout 1 21-04-2025 05:58 AM Page 4



# హీరోయిన్ హన్సికపై దారుణంగా కేసు నమోదు.. కష్టాల్లో దేశముదురు బ్యూటీ



తెలుగు సినిమా దగ్గర హీరోయిన్ గా అత్యంత పిన్న వయస్సులోనే కెరీర్ స్టార్ట్ చేసిన హీరోయిన్స్ లో ఇటీవల యంగ్ హీరోయిన్స్ శ్రీలీల అలాగే కృతి శెట్టి లాంటి బ్యూటీలు కనిపిస్తారు. కాగా ఈ ఇద్దరు హీరోయిన్స్ కూడా కేవలం తమ 17వ ఏటకే సినీ రంగ ప్రవేశం చేసి తెలుగు ఆడియెన్స్ మెయిన్ గా యువత హృదయాలు కొల్లగొట్టారు. ఇలాంటి అంశాలు మన హీరోయిన్స్ లో ఒకింత ఇంట్రెస్టింగ్ గా అనిపిస్తాయి కానీ వీళ్ళ కంటే చిన్న వయస్సులోనే తన వయసుకి మించిన రోల్ చేసిన హీరోయిన్ ఎవరైనా ఉన్నారు అంటే అది హన్సిక మోత్వానీ అని చెప్పాలి. మన తెలుగు సినిమాకి అయితే దేశ ముదురు సినిమాతో అప్పట్లో సంచలనం రేపిన హన్సిక తన తెలుగు సినిమా చేసిన నాటికి తన వయస్సు కేవలం అంటే కేవలం పదిహేనేళ్ళు మాత్రమే.

ఇలా పదిహేనేళ్లకే కెరీర్ స్టార్ట్ చేసిన హన్సిక అక్కడ నుంచి హిందీ కంటే ఎక్కువ తెలుగు సహా తమిళ సినిమాలు చేస్తూ సౌత్ లోనే బిజీగా మారింది. ఇలా కొన్నేళ్లపాటు తన హవా చూపించింది కానీ నెమ్మదిగా ఫేడ్ అవుట్ అవ్వడం కూడా మొదలైంది. కాగా ఇలా గత 2022 ఏడాదిలో హన్సిక అన్నేళ్ల సినిమా లైఫ్ నుంచి పెళ్లి చేసుకొని షాకిచ్చింది. చాలా సింపుల్ గా పెళ్లి చేసేసుకుంది కానీ తాజాగా ఈ హీరోయిన్ పై గృహ హింస కేసుకు సంబంధించి వార్తలు వైరల్ గా మారాయి. అయితే ఈ గృహ హింస కేసులు అనేవి దాదాపు భర్తలపై భార్యలు పెడుతుంటారు అని ఎక్కువగా వింటుంటారు. కానీ ఇక్కడ హన్సిక మీద ఆమె భర్త పెట్టాడా అంటే? సమాధానం కాదు అని తెలుస్తుంది. మరి హన్సిక మీద గృహ హింస కేసు పెట్టడం ఏంటి అనేది ఆరా తీస్తే అసలు విషయం బయటకి వచ్చింది.

కాగా హన్సికకి ఓ సోదరుడు ఉన్నాడు. ప్రశాంత్ మోత్వానీకి హన్సిక కంటే ముందే 2020 లో వివాహం జరిగింది. కాగా తనకి తన భార్యకి సరైన సఖ్యత లేని నేపథ్యంలో తన భార్య అతనిపై సహా హన్సిక ఇంకా వారి అమ్మపై కూడా గృహ హింస కేసును పెట్టిందట. కాగా గత కొన్నాళ్ల నుంచి సాగుతున్న ఈ కేసు నుంచి తనని తన తల్లిని తప్పించాలని తనకి సంబంధం లేదు అన్నట్టుగా ముంబై కోర్ట్ ని ఆమె ఆశ్రయించిందట. దీనిపై ప్రస్తుతం వాదోపవాదనలు ఇరు పక్షాల వైపు జరుగుతున్నాయట. అలాగే ప్రస్తుతం ముందస్తు బెయిల్ లో హన్సిక ఉన్నట్టుగా కూడా తెలుస్తుంది. మరి ఈ కేసు విషయంలో హన్సికకి ఎలాంటి తీర్పు దక్కుతుందో చూడాలి. మరి కాగా హన్సిక ఇపుడు తెలుగులోనే పలు సోలో సినిమాలు చేస్తుండగా వాటితో పాటుగా పలు రియాలిటీ షోస్ లో న్యాయ నిర్ణేతగా కూడా చేస్తున్నారు. హీరోయిన్ గా అయితే ప్రస్తుతం తనకి ఎలాంటి అవకాశాలు లేవు.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# సికందర్ మూవీ రివ్యూ అండ్ రేటింగ్


రాజ్‌కోట్ రాజవంశానికి చెందిన సంజయ్ రాజ్‌కోట్ అలియాస్ సికందర్ అలియాస్ రాజాసాబ్ (సల్మాన్ ఖాన్), రాణి సాయిశ్రీ (రష్మిక మందన్న) అన్యోన్య దంపతులు. తమ ప్రాంతంలోని ప్రజలను కంటికి రెప్పలా చూసుకొంటారు. మంత్రి ప్రధాన్ (సత్యరాజ్)తో వైరం కారణంగా సాయిశ్రీ మరణిస్తుంది. అయితే తన కోరిక మేరకు ముగ్గురికి ఆమె అవయవదానం చేస్తుంది. అయితే అవయవదానం పొందిన వారికి మంత్రి ప్రధాన్ నుంచి ముప్పు ఏర్పడుతుంది. అయితే ఆ ముగ్గురు జీవితాల్లో ఉన్న సమస్యలు, మంత్రి అనుచరులు దాడిని అడ్డుకొనేందుకు సికందర్ ముంబైకి వెళ్తాడు.


మంత్రి ప్రధాన్ కొడుకు అర్జున్‌తో సికందర్ గొడవ ఏమిటి? తన కొడుకుతో గొడవ పడిన సంజయ్‌తో మంత్రి ఎలా ప్రతీకారం తీర్చుకోవాలనుకొన్నాడు? సాయిశ్రీ ఎలా చనిపోయింది? అవయవదాన గ్రహీత వైదేహి (కాజల్ అగర్వాల్)కు ఉన్న సమస్య ఏమిటి? మిగితా ఇద్దరు ఆర్గాన్ డొనేషన్ తీసుకొన్న వారికి ఏర్పడిన ప్రమాదానికి సికందర్ ఎలా అడ్డుగా నిలిచాడు. మంత్రి ప్రధాన్ కొడుకు అర్జున్ పరిస్థితి ఏమైంది? మంత్రి ప్రధాన్‌కు ఎలాంటి గుణపాఠం చెప్పాడు? అనే ప్రశ్నలకు సమాధానమే సికందర్ మూవీ సినిమా కథ.

దర్శకుడు ఏఆర్ మురగదాస్ గతంలో కూడా సామాజిక అంశాలను ఇతివృత్తంగా చేసుకొని సోషల్ రెస్పాన్సిబిలిటీతో సినిమాలను అందించారు. సల్మాన్ లాంటి స్టార్ హీరోను టార్గెట్ చేసుకొని అవయవదానం గురించి ప్రేక్షకులకు అవగాహన కల్పించే విధంగా సల్మాన్ ఇమేజ్‌కు తగిన కథను రాసుకొన్నాడు. అయితే కథను బలమైన సన్నివేశాలు రాసుకొనే క్రమంలో ఆయన ట్రాక్ మిస్ అయ్యాడనే ఫీలింగ్ కలుగుతుంది. మంత్రి, ఆయన కొడుకుతో వైరం అనే పాయింట్‌ను ఈ కథలోకి జొప్పించడమే మైనస్‌గా మారింది. రాజవంశానికి చెందిన రాజాసాబ్.. తలచుకొంటే ఏదైనా చేయగలడు. కానీ ఆ క్యారెక్టర్‌కు ఉన్న స్ట్రెంగ్త్‌ను సరిగా ఉపయోగించుకోలేకపోయాడనే ముమ్మాటికి నిజం. సల్మాన్ ఖాన్ ఎనర్జీ, స్టార్‌డమ్‌ను క్యాష్ చేసుకోవడంలో మురగదాస్ పూర్తిగా విఫలమయ్యాడని చెప్పవచ్చు. ఇక సల్మాన్ ఖాన్ రాజాసాబ్‌గా తన స్టైల్, ఎనర్జీ, ఇమేజ్‌కు తగినట్టుగానే ఫ్యాన్స్‌కు పండగ వాతావరణాన్ని తెచ్చిపెట్టాడనే చెప్పాలి. కానీ సల్మాన్ పాత్ర చూస్తే కింగ్ సైజ్ క్యారెక్టర్ మాత్రం కాదు. రష్మిక యువరాణిగా గ్లామరస్‌గా కనిపించింది. కానీ రష్మిక బాక్సాఫీస్ జోష్‌కు అడ్డుకట్టపడిందనే చెప్పాలి. కాజల్ అగర్వాల్ చాలా నాసిరకమైనా పాత్రకే పరిమితమైంది. ఎలాంటి స్కోప్ లేని వైదేహి పాత్రలో కనిపించింది. సత్యరాజ్, ప్రతీక్ బబ్బర్, శర్మాన్ జోషి పెద్దగా ప్రాధాన్యం పాత్రలే అనిపిస్తాయి.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. సల్మాన్ ఖాన్ స్టార్‌డమ్‌కు తగినట్టుగా పాటలు ఉన్నాయి. ఈ సినిమాలో యాక్షన్ డ్రామాతోపాటు డైలాగ్స్ డ్రామా కూడా ఎక్కువగానే ఉంది. కొన్ని చోట్ల డైలాగ్స్ గుండెను తాకుతాయి. తిరు సినిమాటోగ్రఫి, సంతోష్ నారాయణ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. సినిమా కథకు తగినట్టుగా సాజిద్ నాడియావాలా గ్రాండియర్‌గా నిర్మించారు. ప్రొడక్షన్ వాల్యూస్ బాగున్నాయి. కానీ కంటెంట్ వాల్యూస్ లేకపోవడం ఈ సినిమాకు మైనస్. ఇంకాస్త కంటెంట్ మీద ఫోకస్ పెట్టి ఉంటే.. బెటర్ రిజల్ట్ వచ్చి ఉండేదనిపిస్తుంది.

ఆర్గాన్ డొనేషన్, లవ్, ఎమోషన్స్ అంశాలను జోడించి సల్మాన్ ఖాన్ స్టార్ వాల్యూకు తగినట్టుగా రూపొందించిన సినిమా సికందర్. పక్కా మాస్ ఎంటర్‌టైనర్. ప్రేక్షకుడి ఈ సినిమా నుంచి క్రేజీగా తీసుకెళ్లే అనుభూతులు ఏమీ లేవనే చెప్పాలి. హిందూ రిలేటేడ్ సీన్లలో సల్మాన్ ఫెర్ఫార్మెన్స్ బాగుంది. ఎలాంటి అంచనాలు లేకుండా వెళ్తే మాస్ అంశాలు మెప్పిస్తాయి. సల్మాన్ ఫ్యాన్స్‌కు మాత్రం ఏ విధమైనా నిరాశ ఉండదు. కాకపోతే సికందర్.. బాలీవుడ్ సినిమాకు తక్కువ.. సౌత్ సినిమాకు ఎక్కువగా ఉంది అనిపిస్తుంది.



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com